AP 4PG 04 07 2025 FRIDAY qxp_Layout 1 03-07-2025 09:24 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 04 జూలై 2025

# సుపరిపాలనలో తొలి అడుగు - గ్రామాల్లో పండుగ వాతావరణం

- ఈ నెల ఐదున న బీటీపీ ప్రాజెక్ట్ పనులు పునఃప్రారంభం చేస్తున్నాం.. ఎమ్మెల్యే అమిలినేని
- తొలి అడుగు వేసిన రోజున గ్రామాల్లో పండుగ వాతావరణంలో సాగుతోంది.. ఎమ్మెల్యే అమిలినేని
- సుపరిపాలనలో తొలి అడుగులో ప్రజలకు చేసిన మేలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తాం ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ అంబికా
- ఎంపీ, ఎమ్మెల్యే గారికి అడుగడుగునా ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, టీడీపీ నాయకులు
- సూపర్ సిక్స్ పథకాలు ఏడాదిలోనే అమలు చేస్తాం.. సంక్షోభం నుంచి సంక్షేమం వైపుకు అభివృద్ధి..





అనంతపురం, జూలై 3 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అంభికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, గోళ్ళ వెంకటేషులు, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ జిలాన్ భాష, సీనియర్ నాయకులు కర్లకుంట రామాంజనేయులు, డిష్ మురళి, గాజుల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీలు గురుప్రసాద్, కొల్లాపురప్ప, మాజీ ఎంపీపీ చిత్తప్ప, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, నగేష్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్, పాలబండ్ల హనుమంతరెడ్డి, ధనుంజయ నాయక్, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి కొండాపురం అనిల్ చౌదరి, సర్పంచులు కుమార్, పెరుగు తిమ్మరాజు, చెన్నకేశవ, బొజ్జన్న, లాల్ కృష్ణ, ఎంపీటీసీలు లింగప్ప, ఓబయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మురళి, టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులతో కలసి పాల్గొన్నారు..

ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు ప్రారంభమైన రోజున తల్లికివందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికి వారి తల్లులల ఖాతాలకు జామచేశారు అంటే ప్రజలకు మంచి చేయాలనే చిత్త శుద్ధి మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారికే ఉందన్నారు.. దీంతో పాటు మహిళలకు ఉచిత బస్సును కూడా వచ్చే నెల ఆగస్టులో ప్రారంభిస్తున్నారని, ఇప్పటికే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నారని, ఇదే నెలలో రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి ప్రతి రైతు ఖాతాలకు జమ చేస్తా-రన్నారు.. ఇక పక్క రాష్ట్రంలో గత ఐదేళ్లలో ప్రతి గ్రామానికి తాగునీరు, ఇంటింటికి కుళాయి పథకానికి లక్ష కోట్లు ఖర్చు చేశారు అంటే ఇక్కడ జగన్ ప్రభుత్వం మాత్రం జలజీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేశారని, తిరిగి మన ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంను జలజీవన్ మిషన్ తిరిగి ఇవ్వాలని కోరగా కొన్ని గ్రామాలకు 9 వేల కోట్లు ఇచ్చారని అందులో మన నియోజకవర్గం లేదని, ఎంపీ గారు ఈ విషయాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి మన ప్రాంతానికి జలజీవన్ మిషన్ పథకం ఇవ్వాలని కోరాలని తెలిపారు..పీఎమ్ సూర్య ఘర్ పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తారని ప్రతిఒక్కరు దరఖాస్తూ చేసుకోవాలన్నారు.. మన ప్రాంత జీవనాడి అయిన బీటీపీ పనులను ఈ నెల 5న తిరిగి పునఃప్రారంభం చేస్తున్నామని, ఇక శ్రీరామిరెడ్డి నీళ్లు ఒకటి రెండు రోజుల్లో అన్ని గ్రామాలకు అందుతాయి.. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషాశ్రీ ఇక్కడ ఉన్న వనరులను పూర్తిగా దోచేసి, ఇక్కడి నుంచి పలాయనం చిత్తగించింది. ఆమెకు బయపడి ఎంపీగా ఉన్న రంగయ్య కళ్యాణదుర్గం ప్రాంతంలో తిరగడానికి కూడా బయపడి రాలేదు.. నేడు ఆర్డీటీ పేరు చెప్పి పాదయాత్ర చేశారు అంటే కేవలం ఆయన ఉనికి కోసం మాత్రమే, ఆర్డీటీ యఫ్.సి.ఆర్.ఏ. విషయంలో యువనాయకులు మంత్రి నారా లోకేష్ గారు అమిత్ షా గారి దృష్టికి తీసుకెళ్లారని, కేవలం ఒక్క ఆర్డీటీకే ఇలాంటి చారిటి ట్రస్టులు అన్నింటికీ ఇబ్బందిగా ఉంది.. ఇంకా కొందరు ఎదో క్యూ ఆర్ కోడ్ అంటూ గ్రామాల్లోకి వస్తున్నారని, వారికి అక్రమాలు చేయడం స్కాములు చేయడమే తెలుసని మరి క్యూ ఆర్ కోడ్ అని మీ అకౌంట్లలో డబ్బులు కొట్టేస్తారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు..అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ వారు ఉచితంగా ప్రత్యమ్నాయ పంట కంది విత్తనాలను ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులకు అందజేశారు..అనంతరం గ్రామంలో పలు సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను సంబంధిత శాఖ అధికారులకు తెలిపి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు..

ఎంపీ అంబికా మాట్లాడుతూ రాష్ట్రం గత ఐదేళ్లు సంక్షోభంలో కూరుకుపోయిందని దాన్ని ఏడాదిలోనే సంక్షేమం వైపు కుటమి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చారని అన్నారు.. అలాగే మహిళలు ఆర్థికంగా ఎదగాలని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు, అలాగే మహిళలు కట్టెలపొయ్యిలతో ఇబ్బంది పడకూడదనే గ్యాస్ లు అందించారు నేడు అది భారం కాకూడదనే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు..మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు కూడా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పు తీసుకువచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో ప్రజలు

- తల్లికి వందనం మా ఇంట్లో పిల్లలందరికీ అందింది మేడం
- 4వేలు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న పెద్ద కొడుకు చంద్రబాబు
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో ప్రజలు
- పార్టీలు చూసి పథకాలు ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది.. పరిటాల సునీత
- ప్రజలకు చేసిన అభివృద్ధి చెప్పడంతో పాటు సమస్యలు తెలుసుకుంటున్నాం



రాప్తాడు, జూలై 3 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం లో సూపర్ సిక్స్ పథకాలలో తల్లికి వందనం లో ప్రతి ఇంట్లో చదువు కునే బాలబాలికలకు తల్లికి వందనం అందింది.. నాకు 1వ తేదిన ఇంటి వద్దకే 4వేల రూపాయలు పింఛన్ అందించి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు.. ఇదీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎదురవుతున్న అనుభవాలు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ఆమె అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల బీ.సీ.కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆహ్వానించారు. ఎమ్మెల్యే సునీత పథకాల పేర్లు చదువుతూ ఇందులో ఏవి వచ్చాయి.. ఏవి రాలేదు.. రాకపోతే దానికి కారణాలు ఏంటన్నది వివరిస్తూ ముందుకు సాగారు. దాదాపు అన్ని చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాల మీద సంతృప్తి కనిపించింది. అయితే గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి పలువురు ప్రస్తావించారు. వీటిన్నింటినీ రాసుకుని కచ్చితంగా త్వరలోనే మీకు పింఛన్లు, రేషన్ కార్డులకు అనుబంధంగా వచ్చే పథకాలన్నీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు వేరుసెనగకు అంతర పంటగా లేదా పూర్తి స్థాయిలో కంది సాగు చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం వారికి అందుబాటులో ఉంటూ సూచనలు చేయాలన్నారు. మ-రోవైపు గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాల పై అంతటా సంతోషం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులు తెలిపిన వాటర్ ట్యాంక్ తో పాటు ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి పథకాలు అమలు చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారన్నారు. వైసీపీ పార్టీ పేరు చెప్పి వితంతువులకు కూడా పింఛన్లు రాకుండా చేశారన్నారు. త్వరలోనే వీరందరికీ న్యాయం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న బూత్ ఇన్ ఛార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలు కూడా తెలుసుకోవాలన్నారు. అవన్నీ తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుకున్న ప్రకారం ప్రతి ఇంటి స్పందన తెలిసే విధంగా యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమిప్రభుత్వం ఇచ్చినవాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు

శింగనమల, జూలై 3 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏడవ మండల మహాసభ సిపిఐ మండల కార్యదర్శి వన్నూరు స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ హాజర-య్యారు, ముందుగా ఎమ్మార్వో. కార్యాలయం నుండి 100మందితోర్యాలీగా వెళ్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపంలో మహసభ నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మితవాద మతోన్మాద కార్పొరేట్ శక్తుల విధానాలను నిరంతరం కమ్యూనిస్టులుగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుకూల సిద్ధాంతాన్ని నరేంద్ర మోడీ మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందని, దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు, నరేంద్ర మోడీ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరింప చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారిపై నక్సలైట్ అనే ముద్ర వేస్తూ ప్రజాస్వామిక విలువలను అణచివేస్తోందన్నారు.



దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందని, దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని, రైతుల ఆశయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అప్పులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు అడియాశలై ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారని, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని,కార్పొరేట్ శక్తుల దౌర్భాగ్య పరిస్థితుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలనీ పిలుపునిచ్చామన్నారు

## జిల్లా ఎస్సీ సెల్ కమిటీ విభాగం కార్యవర్గ సమావేశం

అనంతపురం, జూలై 3 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు ఈరోజు వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె మీద నరసింహులు గారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ కమిటీ విభాగం కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు జిల్లా యస్ సి సెల్ కమిటీ సభ్యులు మండల ఎస్సీలు కమిటీ సభ్యులు రావడం జరిగింది ఈ కార్యక్రమానికి . ముఖ్య అతిథిగా గౌరవనీయులు పెద్దలు మాజీ శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డి గారు రావడం జరిగినది .ఆయన మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రాసిన రాజ్యాంగం ప్రకారం పరిపాలన జరగలేదు. ఈ కూటమి ప్రభుత్వం తెచ్చిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది .ఎస్సీ. ఎస్టీ లపై అనేక దాడులు దానికి ఉ దాహరణ.చంద్రగిరి మండలం వైయస్సార్ పార్టీ మండల యస్ సి సెల్ అధ్యక్షులు అజయ్ కుమార్ దంపతులపై టిడిపి నాయకులు దాడి చేయడం చాలా దారుణం .రాప్తాడు నియోజకవర్గం ఏడుగురాళ్లపల్లిలో దళిత మైనర్ బాలికపై అత్యాచారం. ఆ కుటుంబానికి ఇప్పటికి న్యాయం జరగలేదు. తాడిపత్రి నియోజకవర్గం లో సింగన మల నియోజవర్గంలో వైఎస్ఆర్ పార్టీ .వెన్నెముకల ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన వారిపై కక్షసాధింపులు వారిపై అక్రమ కేసులో దాడులు దౌర్జన్యాలో. దళిత ఆడపడుచులపై అత్యాచారాలు అగత్యాలు వీటన్నిటికీ కూడా మేము చూస్తూ ఊరుకోం. తరుపరి కార్యక్రమం. ప్రజాబద్ధంగా శాంతియుతంగా. దాడికి ప్రతిదాడిగా చేస్తామని .ఏ గ్రామంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలపై దాడి జరిగిన వెంటనే సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించి ప్రజల్లోకి తీసుకుపోవాలని కోరుతున్నామని తెలియజేయడం జరిగింది



.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు. అనంత వెంకటరామిరెడ్డి గారు. అనంతపురం జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె మీద నరసింహులు గారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ .అధికార ప్రతినిధి . ఎగ్గుల శ్రీనివాసులు. ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

పెన్నో ఓబులేష్. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. సాములు రాజగోపాల్. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి. గోవిందప్ప . జిల్లా ఎస్సీ సెల్. ఉపాధ్యక్షులు. డబ్బే రాఘవ .సింగన మల నియోజకవర్గం ఎస్సీ సెల్ మంత్రి ఆంజనేయులు. పెరవలి రామాంజినేయులు. పామిడి ఓబులేసు. అనంతపురం జిల్లా వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మీ వరికూటి కాటమయ్య.. వైయస్సార్ పార్టీ అనంతపురం జిల్లా యస్ సి సెల్ విభాగం నాయకులు పాల్గొనడం జరిగినది

## గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం

ఉరవకొండ, జూలై 3 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు గురువారం రోజున మోపిడి గ్రామం నందు మహిళల గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం మరియు బాల్య వివాహాలపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎఫ్ ఎం డి షఫీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది తల్లిదండ్రులు అబ్బాయిల మీద మోజుతో గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి కడుపులో ఉన్నది ఆడశిశువు అయితే అబార్షన్ లకు పాల్పడుతున్నారని ఇది చట్టరీత్యా నేరమని అన్నారు. అలాగే బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బల్య వివాహాల వలన పిల్లల చదువు తో పాటు కెరీర్ పాడై భవిష్యత్ అంధకారం అవుతుందనని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేరని ,టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు కారణమవుతుంది తెలిపారు.



టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లిపిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, శారీరిక మానసిక సమస్యలకు కారణవ-ంవుతాయని అన్నారు. మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యంతో పాటు తొందరగా వృధ్యాపం మీదపడడం పిల్లలలో తక్కుక బరువుకల పిల్లలు పుట్టడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందని వివరించారారు.

కావున పిల్లలు పెళ్లికి తొందర పడకుండా చదువుపై దృష్టి సారించాలని ,ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కమ్యూనిటీ ఆఫీసర్ హెబ్సిబా ఆశాలు మొదలగువారు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో యాడికి ఆర్యవైశ్య వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో తాడపత్రి పట్టణానికి చెందిన శ్రీ రాగ చరిత ఈ ఎన్ టి స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని, శిబిరంనకు వచ్చిన ప్రజలకు డాక్టర్ ఎం జస్మితరెడ్డి వైద్యం చేసి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, కేదార్, నితిన్, లక్ష్మీనారాయణ, పవన్ తదితరులు పాల్గొని ఈ వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బూత్ ఇన్చార్జులు, యూనిట్ క్లస్టర్ ఇన్చార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కె ఎస్ ఎస్ సభ్యులు తమ వంతు బాధ్యతగా ప్రతి ఇంటిని సందర్శించి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుపుతూ, బూత్ కన్వీనర్లు సందర్శించిన ఇండ్లను నమోదు చేయడానికి తెలుగుదేశం పార్టీ తరఫున మై టిడిపి అనే యాప్ అందుబాటులో ఉందని, ఈ యాప్ ను ఉపయోగించే విధానాలను వివరించారు. ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కరపత్రాలను అందజేసి ఏడాది కూటమి ప్రభుత్వ విజయాలను వివరించాలని మొదలైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు బొట్టు శేఖర్, మధురాజు,తాండ్ర విక్రమ్, ఆదినారాయణ, నాగేంద్ర, మహమ్మద్, హాజీ మస్తాన్, లక్ష్మీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు కూటమి ప్రభుత్వ విజయాలను వివరిస్తున్న టిడిపి నాయకులు



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాటు సాధించిన విజయాలను చేసిన మంచిని వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, ఐ టీడీపీ అధ్యక్షులు నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, నంద్యాల రంగస్వామి, నంద్యాల రామాంజి, రామచంద్రారెడ్డి, చందు, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



ఉరవకొండ, జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. జీఎం శ్రీనివాసులు లక్ష్మీదేవి గార్ల చిన్న మనవడు జీఎం వైద్విక్ శ్రేయన్ మొదటి జన్మదిన శుభ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు చిరంజీవి వైద్విక్ శ్రేయన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్విక్ తండ్రి జీఎం బాలాజీ, తల్లి అనూష,అన్న ధార్విక్ శ్రేయన్, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## విజిబుల్ పోలీసింగ్, పల్లెనిద్ర (నైట్ హాల్ట్) కార్యక్రమాలు



పుట్టపర్తి, జూలై 3 (అనంత ప్రభ)

ప్రతి రోజూ జిల్లా వ్యాప్తంగా, సాయంత్రం వేళల్లో విజిబుల్ పోలీసింగ్ తో పాటు రాత్రి వేళలో గ్రామాలను సందర్శించి పల్లెనిద్ర నైట్ హాల్ట్ కార్యక్రమాలను విస్తృతంగా శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ప్రతిరోజు

విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటున్నారు

రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు వారి వారి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సమస్య ఆత్మకమైన గ్రామాలలో పల్లెనిద్ర నైట్ హాల్ట్ నైట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## జూలై 27న బెస్త (గంగపుత్ర) ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం "బ్రోచెర్" విడుదల




అనంతపురం, జూలై 3 (అనంత ప్రభ )

జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో 27-7-2025 ఆదివారం అనంతపురం నగరంలో గల గంగపుత్ర కమ్యూనిటీ హాల్లో నిర్వహించ తలపెట్టిన బెస్త గంగపుత్ర వివాహ పరిచయ కార్యక్రమానికి సంబంధించిన "బ్రోచెర్"ను ఈరోజు ప్రెస్ క్లబ్ లో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక,చెన్నై, మహారాష్ట్ర,లలో గల బెస్త గంగపుత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అత్యంత వెనుకబడిన ఈ కులంలో పెళ్లిళ్లు చేసుకోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,సుధూర ప్రాంతాల నుంచి వచ్చేవారు 26వ తేదీ సాయంత్రమే అనంతపురం చేరుకొనే వారికి,వసతి (అకామిడేషన్) మరియు 27వ తేదీన ఉచిత భోజన వసతులు కలుగజేయడం జరుగుతుంది, వధూవరులకు ప్రత్యక్షంగా సంబంధాలు కుదుర్చుకోవడంతోపాటు, అక్కడికి వచ్చిన వారందరి వివరాలతో కూడిన డిజిటల్ పెన్ డ్రైవ్ కూడా ఉచితంగా అందించబడుతుంది,తద్వారా ఇంటికి వెళ్లిన తర్వాత కూడా వధూవరులకు సంబంధించిన వివరాలను చూసుకోవచ్చునని,అలాగే చట్టబద్ధంగా విడిపోయిన వారు,భార్య లేక భర్త చనిపోయిన వాళ్ళు కూడా చట్టబద్ధమైన డాక్యుమెంట్స్ ఇచ్చి సంబంధాలను కుదుర్చుకోవచ్చునని, ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలలో ఉన్న బెస్త కుల పెద్దలు,ఆయా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,స్వచ్ఛంద సేవకులు,ధాతలు,రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,గౌరవాధ్యక్షులు చంద్రబాబు, పుల్లయ్య, ఉపాధ్యక్షులు గంగప్ప,ట్రెజరర్ నాగేంద్ర, వెంకటేష్(వెంకి) గంగాధర్,హరినాథ్,శంకర్, బి ఏ శ్రీనివాసులు,శేషాద్రి, కే శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా 35వ వార్డులో పర్యటించిన కౌన్సిలర్ విజయకుమార్





తాడిపత్రి , జూలై 3 (అనంత ప్రభ )

తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జె.సి.అష్మిత్ రెడ్డి మరియు తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జె. సి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు స్థానిక ఆంజనేయ మాన్యం 35వ వార్డులో పర్యటించి ఇంతవరకు మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియపరచడం జరిగింది.

ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా మున్ముందు అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందే విధంగా చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కౌన్సిలర్ విజయకుమార్, బూత్ ఇంచార్జ్ కత్తి రామాంజనేయులు, శివ, నరేంద్ర, బుజ్జి, కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది

## స్నేహితుని జ్ఞాపకార్థం మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం




యాడికి, జూలై 3 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు అహురున్ బాబు (అజయ్ ) జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరము అతని బాల్యమిత్రులు సురేష్,సునీల్, వేణు కలిసి యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి పదివేల రూపాయలను బహుమానంగా ఇస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం అహురున్ బాబు జన్మదిన సందర్భంగా ఈ సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన దేదీప్య అనే విద్యార్థికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎవరైనా మిత్రుడు మరణిస్తే వారిని స్మశాన వాటిక వరకే తీసుకెళ్తారు తప్ప అతని ఆశయాలకు ఇప్పటికీ జీవం పోస్తూనే ఉన్నారని, అతడు మరణించిన కూడా అజేయంగా ఉండాలి అనే ఉద్దేశంతో అతని ఆశయాలను, సమాజానికి సేవ చేయాలి అన్న ఆలోచనలను ఇప్పటికీ వారి మిత్రులు పాటిస్తున్నారని, వారి మిత్ర బృందాన్ని పలువురు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతా రామాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస యాదవ్, విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, సామాజిక సంఘసంస్కర్త ఆకుల సురేష్, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్, అబ్దుల్ రజాక్, కులశేఖర్ నాయుడు, కృష్ణమూర్తి చౌదరి, చంద్రశేఖర్, లక్ష్మీనరసింహ, జనార్ధన్, అరుణ్ బాబు, కె.వి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని జ్ఞాపకార్థం యాడికి హైస్కూల్ కు వాటర్ ట్యాంక్ వితరణ



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన అజయ్ బాబు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి మరియు అదే పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ కరోనా సమయంలో అర్థాంతరంగా తనువు చాలించాడు, గురువారం అజయ్ బాబు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని లియో క్లబ్ ఆఫ్ యాడికి వారు మినరల్ వాటర్ ట్యాంక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. లియో సభ్యులు మాట్లాడుతూ బాబు పుట్టిన ఊరికి చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత మేలు చేయాలని సంకల్పంతో లియో క్లబ్ యాడికి అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఊరిలో పచ్చదనం కోసం, విద్యార్థులలో క్రమశిక్షణ కోసం, ఊరిలో జరిగే కార్యక్రమాలు ఏవైనా ఎంతో శ్రమనోర్చి విజయవంతంగా జరిపి, సమాజంలో తన వంతు పాత్ర పోషించాడు అని, అటువంటి గొప్ప వ్యక్తి దురదృష్టవశాత్తు కరోనా సమయంలో చనిపోవడం చాలా బాధాకరమైన ఘటన అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన సేవా మార్గంలో నడుస్తూ లియో క్లబ్ ఆఫ్ యాడికి వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన మినరల్ వాటర్ ట్యాంకును అజయ్ బాబు జ్ఞాపకార్థంగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగిందని అజయ్ బాబు స్నేహితులు తెలిపారు. లియో క్లబ్ డైరెక్టర్స్ ఆసిఫ్, శివహరి, రఘు, విశ్వం వారి సహకారంతో లియో సభ్యులు తిరుమలేష్, కార్తీక్, రాజశేఖర్, శివ, యువరాజ్, కుమార స్వామి, రాజబాబు, బాబు, నరేష్, గిల్లి, సిద్దూ ఈ కార్యక్రమంను ఏర్పాటు చేశారు

## కూడేరు మండలానికి రెగ్యులర్ తహాశీల్దారు ను నియమించండి,..సిపిఐ



కూడేరు, జూలై 3 (అనంత ప్రభ)

కూడేరు మండల తహాశీల్దారు కార్యాలయనికి రెగ్యులర్ తహాశీల్దారు నియమించాలంటూ సిపిఐ గురువారం రోజున తహాశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ మల్లికార్జున మాట్లాడుతూ కూడేరు తహాశీల్దారు కార్యాలయానికి గత సంవత్సర కాలంగా రెగ్యులర్ తహాశీల్దారు లేకపోవడంతో పలు ప్రజా సమస్యల ఆగిపోయి ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని దాంతో కూడేరు మండలానికి రెగ్యులర్ తహాశీల్దారు నియమించాలంటూ ఉరవకొండ తాలూకా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున రెవెన్యూ ఉన్నతాధికారులకు విన్నవించారు. అందుకు స్పందించిన రెవెన్యూ డివిజనల్ అధికారి కూడేరు మండలం తో పాటు వజ్రకరూరు, విడపనకల్లు దాదాపు 6 మండలాలలో రెగ్యులర్ తహాశీల్దారులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయంపై స్పందించిన రెవెన్యూ డివిజనల్ అధికారి త్వరలోనే కూడేరు తహాశీల్దారు కార్యాలయానికి రెగ్యులర్ తహాశీల్దారు నియమిస్తామని అన్నారు. దాంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, రైతు సంఘం నాయకులు రమణప్ప, తాలూకా రైతు సంఘం నాయకులు ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, మల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను విచారించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



శింగనమల, జూలై 3 (అనంత ప్రభ )

సింగనమల మండలం. శ్రీ తిప్పే నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె. ఆర్.ఆర్. సి, అనంతపురం వారు శింగనమల మండలం లో ఆకులేడు, లోలూరు గ్రామాలలో వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలను విచారించడం జరిగింది అలాగే రీ సర్వే జరుగుతున్న మట్లగొంది గ్రామంలో క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. వీరితో పాటు తహసీల్దార్ శేషారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పి. నారాయణ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరున్ మరియు సంబంధిత గ్రామ వీఆర్వో తాతయ్య. గ్రామ సర్వేయర్లు పవన్ పాల్గొనడం జరిగింది..

## మొహర్రం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, సిఐ రాజు



కూడేరు, జూలై 3 (అనంత ప్రభ )

కూడేరు మండల వ్యాప్తంగా మొహర్రం వేడుకలను ప్రశాంత జరుపుకోవాలని సీఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ మొహర్రంను వ్యక్తిగత మరియు రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగకూడదన్నారు. సామరస్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ప్రజల మధ్య ఐక్యతతో సామరస్యం గా జరుపుకోవాలని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు

## కూడేరులో సిపిఐ పార్టీ కమిటీ ఎన్నిక



కూడేరు, జూలై 3 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని విఘ్ననశ్వరకాలనీలో గురువారం రోజున సిపిఐ శాఖ కమిటీ ని మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. శాఖ కార్యదర్శిగా ఈడిగ అశ్వర్థమ్మ,సహాయ కార్యదర్శిగా ఉప్పర జ్యోతి, మీనా,కమిటీ సభ్యులుగా లతమ్మ,దేవి,అంజనమ్మ సుబ్బమ్మ,వరలక్ష్మి,రాణి నాగమ్మ,సరస్వతి గాయత్రిలను ఎన్నకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప,ఎన్ఎఫ్ఐ డబ్ల్యుజిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్,వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు. మలరాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ. సీనియర్ నాయకులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దన్న తమ్ముణ్ణి పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు




కూడేరు, జూలై 3 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురం వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తమ్ముడు రోడ్డు ప్రమాదమునకు గురికావడం జరిగినది. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న పెద్దన్న తమ్ముడిని ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ మహిళ జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, విహెచ్పిఎస్ కార్యదర్శి కలగళ్ల ముత్యాలు,ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి చకరి ఎర్రిస్వామి, ఓబుళపతి, సతీష్ తదితరులు చికిత్స పొందుతున్న పెద్దన్న తమ్ముడిని ఆయన ఆరోగ్యం పై అడిగి తెలుసుకున్నారు

## జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా..

పుట్టపర్తి, జూలై 3 (అనంత ప్రభ)

జిల్లావ్యాప్తంగా నేరాల నియంత్రణకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసేందుకు నిర్మానుషమైన ప్రదేశాల పై పోలీస్ సిబ్బంది ఈరోజు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు

బహిరంగంగా మద్యం సేవించడం , గ్యాంబ్లింగ్ ,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు శ్రీకారం చుట్టారు.

అడవి ప్రాంతంలో పరిసరాల నిర్మాణస్యమైన ప్రాంతాల తో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఇతర నేరాలు జరగకుండా డ్రోన్ కెమెరాల తో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు

AP 4PG 04 07 2025 FRIDAY qxp_Layout 1 03-07-2025 09:24 PM Page 3



## ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీసు ముందు ధర్నా




ఉరవకొండ, జూలై 3 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామం కాశీయేశ్వర స్వామి సుంకలమ్మ దేవాలయ భూమి గత 30 సంవత్సరాల నుండి గుత్త చెల్లించి పంట సాగు చేసుకుంటున్నాం ఈ భూములకు ఖాతా నంబరు రీ సర్వే జరిగినందువలన వారి సమస్యను పరిష్కరించాలని పొట్టిపాడు గ్రామంలో 100 ఎకరాలలో 35 మంది కౌలు రైతులు సాగు చేయుచున్నాము .గతం నుండి సిసిఆర్ కార్డులు ఇవ్వబడినది సిసిఆర్స్ కార్డు రీ సర్వే వలన సమస్యగా ఉంది ఈ గ్రూపు నమోదు చేయడానికి రీ సర్వే సమస్యలను పరిష్కరించి కౌలు రైతులందరికీ సి సి ఎస్ కార్డు మంజూరు అయితే అన్నదాత సుఖీభవ పథకం బ్యాంకు రుణాలు పంట నష్టపరిహారము ఇన్సూరెన్స్ ఎరువులు మరుగు మందులు ఇత్తనాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం డిమాండ్ చేశారు ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ఈ కార్యక్రమంలో నియోజవర్గం కౌలు రైతు సంఘం పెద్ద ముస్తూరు వెంకటేష్ మండల కౌలు రైతు సంఘం సుంకన్న వజ్రకరూరు మండల నాయకులు సురేంద్ర తాయన్న ,రామాంజనేయులు, వన్నూరప్ప సుంకన్న , కుళ్లాయప్ప పెన్నయ్య సుంకన్న ,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు నుండి విశేష స్పందన

ఉరవకొండ, జూలై 3 (అనంత ప్రభ)

భారత రాజ్యాంగం ఏ పాలన చెప్పిందో దాన్ని నూటికి నూరు శాతం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక %ఽ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శా-సనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా రెండోవ రోజు గురువారం ఉదయం ఉరవకొండ నియోజకవర్గం, ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి పాల్గొని,ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరిస్తూ వారు చెప్పే సమస్యలు వింటూ వారు అందజేసిన అర్జీలను స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి సంబందించి అధికారులకు ఆదేశాలు ఇస్తూ కార్యక్రమం కొనసాగింది.

ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ గత ప్రభుత్వము 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపేసి ఉంటే మా ప్రభుత్వం రూ.13 వేల కోట్లు తో 70 పథకాలను పునర్దించడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టడం జరిగిందని, రాష్ట్రంలో ప్రశాంతత వాతావరనాన్ని నెలకొల్పడం తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధి భరోసానిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో ఆరాచకన్నీ,అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఆలోచన



దోరణాలను ఖండించాలన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడం తో పాటుగా మేము ఎన్నికల ముందు ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నాముని,ఇప్పటికే అన్న క్యాంటీన్లు,దీపం పథకం ప్రారంభించామని, మూడు వేలు ఉన్న పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం జరిగిందని,గత ప్రభుత్వం 5 సంవరాల కాలంలో రూ.1000 పెంచితే,మా ప్రభుత్వం ఒక్కే సారి రూ.1000 పెంచిందని తెలిపారు. అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస-త్తున్నామని దాంతోపాటు అభివృద్ధి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్, జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్ సోమశేఖర్ కు ఘన సన్మానం



ఉరవకొండ, జూలై 3 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నూతనంగా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ గా నియమితులైన రాయంపల్లి సోమశేఖర్ గారికి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి ,సీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకుడు పాల్తూరు ఆనంద రాజు గారు, ఉరవకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ పరిశీలికుడు చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, డిజిహెచ్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, లత్తవరం చంద్రశేఖర్, కోనాపురం ఏరి స్వామి, రాకెట్ల శ్రీరాములు, ఆనందు, చిన్న ముస్తూర్ రామకృష్ణ, ఆంజనేయ, పాల్తూరు వాల్మీకి రాముడు, ఉరవకొండ మీనుగ రామాంజనే-యులు, మీనుగా పెద్దన్న, మోపిడి రామ్మూర్తి, ప్యాపిలి వీరాంజనేయులు, మోపిడి టీచర్ మల్లికార్జున, కౌకుంట్ల రామాంజనేయులు, బోయ గంగన్న, తదితరులు పాల్గొన్నారు..

## కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటం

- ఏడాదిగా దళిత సామాజికవర్గంపై దాడులు
- గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం సత్తా చాటాలి
- దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ సెల్ ముందుండాలి
- ఈనెల 15 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించండి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు



అనంతపురం, జూలై 3 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హెూంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో "నా ఎస్సీ, నా ఎస్టీ" అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## కోటేగంటి జావిద్ భాష పుట్టినరోజు శుభాకాంక్షలు



తాడిపత్రి, జూలై 3 (అనంత ప్రభ)

03 - 07 - 2025 గురువారం కోటేగంటి జావిద్ భాష పుట్టినరోజు సందర్భంగా తాడిపత్రి పట్టణం హజరత్ సైదు మస్తాన్ వలి దర్గా ,హజరత్ సిద్దు బాషా దర్గా, హజరత్ హాజీ వలి దర్గా లలో చక్కెర పాతియా చేయించిన కోటేగంటి నబి రసూల్ తనయుడు కోటేగంటి జావిద్ భాష .

కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటిగంటి నబి రసూల్ తనయుడు కోటిగంటి జావిద్ భాష, కోటేగంటి గంటి అమీర్ భాష, డి రెహమాన్, హుస్సేన్ పీరా, కుళ్లాయప్ప, జాయి, రజాక్ వలి, మస్తాన్, బాబా ఫక్రుద్దీన్, పాల్గొన్నారు









## అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం



ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

### తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్ధరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

### తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

### తగినంత నిద్రలేకపోవడం

ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

### నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

### ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం


బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన్ ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.

AP 4PG 04 07 2025 FRIDAY qxp_Layout 1 03-07-2025 09:24 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com